కథ

# మనసు విలువ

## రాఘవి

**అప్పుడే ఆఫీసు నుంచి వచ్చిన ప్రవీణ్‌నుద్దేశించి "నీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి. ముందు భోజనం చేయి" అన్నాడు రామారావు. భర్తకొడుకును అడిగే విషయం ఏమిటో ఊహించింది అంజలి. భోజనం చేస్తూనే 'ఏ విషయమో!' అనుకున్నాడు ప్రవీణ్. భోజనం ముగించిన తర్వాత తండ్రి దగ్గరకు వెళ్ళి నిల్చున్నాడు. ప్రవీణ్‌ని చూసి–**

"మొన్న కామేశం నుంచి లెటర్ వచ్చింది. ముహూర్తాలు ఎప్పుడు పెట్టుకుందాం? అని వ్రాశాడు" అన్నాడు రామారావు.

"ఇప్పుడు నా పెళ్ళికి తొందరేముంది?" అన్నాడు ప్రవీణ్ మొహాన్ని కాస్త చిరాగ్గా పెట్టి.

"అదేంటిరా? ఉద్యోగం చేస్తున్నావుగా. ఇంకా తొందరేమిటంటావేమిటి?" అంది అంజలి.

"తర్వాత చేసుకుంటాను" అని మరోమాటకు అవకాశమివ్వకుండా గబగబా తన గదిలోకి వెళ్ళిపోయాడు ప్రవీణ్.

తన కొడుకు మాటల్లోనే కాకుండా మొహంలో కన్పించిన విముఖతకు అంజలికి అనుమానం కలిగింది. 'కొంపతీసి వీడికి ఈ పిల్ల నచ్చలేదా?' అనుకుంది.

"సమాధానం స్పష్టంగా చెప్పకుండా అలా వెళ్ళిపోయాడేంటి వీడు?" అన్నాడు రామారావు.

"ఈ సంబంధం నచ్చలేదేమో!" అంది అంజలి.

"ఇప్పుడు నచ్చక పోవడమేమిటి? మొదటి నుంచీ అనుకుంటున్నదే కదా! అయినా ఈ సంబంధానికి ఏం తక్కువ? ఎలా చేసుకోడో నేనూ చూస్తాను" రామారావు కోపంగా అన్నాడు.

ఆ క్షణంలో తన చిన్ననాటి స్నేహితుడు కామేశం గుర్తుకు వచ్చాడు రామారావుకు.

*** *** ***

ఇద్దరూ చిన్నతనం నుంచీ మంచి స్నేహితులు. చదువుల్లో ఒకరితో మరొకరు పోటీ పడేవాళ్ళు. ఇద్దరి తండ్రులూ ఒకే ఆఫీసులో కొలీగ్స్ కావడం వల్ల వీళ్ళ స్నేహం బాగా పెరిగింది. ఎప్పుడైనా మిత్రులిద్దరికీ గొడవ వచ్చినప్పుడు కామేశం తండ్రి వీరి తగాదా తీర్చి 'ఎప్పుడూ అలా గొడవ పడకూడదు'అనేవాడు. అలా వారి స్నేహం హైస్కూల్ రోజుల నుంచి కాలేజీ చదువు పూర్తయ్యే వరకూ కొనసాగుతూ వచ్చింది. ఉద్యోగాలు వచ్చాక వేర్వేరు ఊళ్ళలో స్థిరపడ్డారు. ఇద్దరి ఇళ్ళల్లో శుభకార్యాలు ఏ ఒక్కరు లేకుండా జరిగేవి కావు. రామారావుకు ఒక్కడే సంతానం. కామేశానికి ఒక అమ్మాయి. ఒక అబ్బాయి. ఒక రోజు మాటల సందర్భంలో 'మా అబ్బాయికి మీ అమ్మాయిని చేసుకుంటాను" అని అనడంతో కామేశం కూడా ఒప్పుకున్నాడు. అలా వారు తమ స్నేహ బంధాన్ని చుట్టరికంగా మార్చుకోవాలని కోరుకున్నారు.

* * *

ఆ రోజు ఆదివారం. క్రికెట్ మ్యాచ్ రావడంతో టీవీకి అతుక్కుపోయాడు ప్రవీణ్. ఇంతలో రామారావు వచ్చి అటూ, ఇటూ పచార్లు చేస్తున్నాడు. తండ్రి ప్రవర్తన ప్రవీణ్‌కు వింతగా తోచింది. ఎప్పుడూ తనతో పాటు క్రికెట్ మ్యాచ్ వదలకుండా చూసే ఆయన అలా తిరుగుతుండటం చూసి మళ్ళీ ఆ సంబంధం ప్రస్తావన తేవడానికి ప్రిపేర్ అవుతున్నారేమోనని భయపడ్డాడు. తన ఫ్రెండ్ శంకర్ ఇంటికి వెళ్ళినా బావుండేది. ఇక్కడ బుక్కైపోయాను అనుకున్నాడు.

ఇంతలో మౌనాన్ని ఛేదిస్తూ "కామేశానికి లెటర్ వ్రాస్తాను ముహూర్తాలు పెట్టించమని" ప్రస్తావనకు నాంది పలికాడు రామారావు.

తండ్రి మాటలకు ప్రవీణ్ అసహనంగా కదిలాడు. 'ఇంక పూరుకుంటే లాభం లేదు. మౌనంగా వున్నా అర్ధాంగీకారమనుకుంటారు', అనుకుని–

"సారీ నాన్నగారూ! నాకు ఈ పెళ్ళి ఇష్టం లేదు" అన్నాడు కాస్త ధైర్యం తెచ్చుకుని.

కొడుకు మాటలకు రామారావు షాకయ్యాడు.

"పెళ్ళి ఇష్టం లేదా? ఈ సంబంధం నచ్చలేదా?" నెమ్మదిగానే అన్నా కాస్తంత కటువుగానే పలికాడు రామారావు.

"నేను నీలిమను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను" అన్నాడు ప్రవీణ్.

ఆ సమయంలో నీలిమ ఎవరో అడగాలన్పించలేదు రామారావుకి. ఎప్పుడూ తన మాటకు అడ్డు చెప్పని కొడుకు ఈ విషయంలో నిక్కచ్చిగా చెప్పేసరికి రామారావు హతాశుడయ్యాడు. తండ్రీ కొడుకుల సంభాషణనంతా ప్రక్క గదిలో నుంచి వింటున్న అంజలి వడివడిగా కొడుకు దగ్గరకొచ్చి

"మీ నాన్నగారు నీకు కామేశం గారమ్మాయి సౌహార్దనిచ్చి పెళ్ళి చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నారు కదా! నీవిప్పుడు ఈ సంబంధం వద్దంటే మీ నాన్నగారు తన స్నేహితుని దగ్గర తలెత్తుకోగలరా?" కోపంగా ప్రశ్నించింది.

"నేను నీలిమకు మాటిచ్చాను ఆమెను పెళ్ళి చేసుకుంటానని. ఆమెను తప్ప వేరొకరిని పెళ్ళి చేసుకోలేను" అన్నాడు ప్రవీణ్ ఎప్పటినుంచో చెప్పాలనుకుంటున్న విషయాన్ని ఇలా సూటిగా చెప్పే అవకాశాన్ని కన్పించిన తండ్రికి మనసులో కృతజ్ఞతలు తెలుపుకుంటూ.

ప్రవీణ్ తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా చెప్పి భారం దించుకున్నా తండ్రి మాత్రం ఆరోజు నుంచి అతనితో మాట్లాడ్డం మానేశాడు. తండ్రి ప్రవర్తన ప్రవీణ్‌కి బాధగా వుంది. అతడి మనసులో సంఘర్షణ బయల్దేరినా తను తీసుకున్న నిర్ణయమే రైటని అనుకున్నాడు. అయినా తండ్రి ముభావంగా వుంటూ,తనని ఓ అపరిచితునిలా ట్రీట్ చేయడం భరించలేక ఓరోజు వాళ్ళమ్మని నిగ్గదీశాడు.

"అమ్మా నేను ప్రేమించిన అమ్మాయిని పెళ్ళాడాలనుకోవడం తప్పా?" అన్నాడు. భర్తతో



పాటు కొడుకూ బాధ పడుతున్నాడని అంజలి గ్రహించింది.

"మీ నాన్న గారు తన స్నేహితునికి మాట ఇవ్వకపోతే ఏ ఇబ్బందీ వుండేది కాదు. ఇప్పుడు ఈ విషయం తన స్నేహితునితో చెబితే అతను ఏమనుకుంటాడోనని చాలా మధనపడుతున్నారు" అంది.

"నన్ను క్షమించమ్మా. నేను చిన్నప్పటి నుంచీ నాన్నగారు ఏం చేయమంటే అదే చేశాను. ఆయన ఏం చదవమంటే అదే చదివాను. చివరకు ఉద్యోగం కూడా ఆయన ఇష్టపడేదే చేస్తున్నాను. ఈ ఒక్క విషయంలో తప్ప నాన్న గారి ఏ అభిప్రాయాన్నీ నేను వ్యతిరేకించలేదు. కాని ఇది మనసుకు సంబంధించింది. ఇష్టంలేని పెళ్ళి చేసుకుని జీవితమంతా గడపగలనా? అందుకే నాన్నగారి మాటకు 'నో' అని చెప్పక తప్పలేదు" అన్నాడు ఆవేదనగా.

"కాని ఆ సౌహార్దకు ఏం తక్కువరా?" అంది అంజలి.

"ఏం తక్కువని కాదు. నా మనసుకు నీలిమ బాగా నచ్చింది" అన్నాడు.

ప్రవీణ్ ఈ విషయంలో తప్ప దేనికీ అడ్డు చెప్పలేదు. అతడు చెప్పిన మాటల్లో నిజం వుందనిపించింది అంజలికి. ఆ రాత్రి పడుకున్నప్పుడు భార్యతో–

"రేపు కాకినాడ వెడుతున్నాను. కామేశంతో వాళ్ళమ్మాయికి వేరే సంబంధం చూసుకోమని చెబుతాను" అన్నాడు రామారావు. సమస్య తేలిగ్గా పరిష్కారమవుతున్నందుకు వూపిరి పీల్చింది అంజలి.

*** *** ***

తన స్నేహితుడు రావడంతో ఎంతో సంతోషించాడు కామేశం.

"ఏంట్రా! ఈ మధ్య రావడం తగ్గించేశావ్?" అడిగాడు మిత్రుణ్ణి.

"నువ్వు మాత్రం వచ్చి ఎన్ని నెలలైందీ?" ఎదురు ప్రశ్న వేశాడు రామారావు.

"అది సరే కాని ఏమిటి విశేషాలు? అందరూ బాగున్నారా? ప్రవీణ్ ఉద్యోగం ఎలా వుంది?" ప్రశ్నల వర్షం కురిపించాడు.

వెంటనే రామారావు మొహంలో దిగులు చోటుచేసుకుంది. అలా వాళ్ళిద్దరూ కుశల ప్రశ్నలు వేసుకుంటూ బయట కూర్చుని, మాట్లాడుకుంటున్నారు. లోపలి నుంచి కామేశం భార్య సుమతి వచ్చింది.

"రండి అన్నయ్యా భోజనానికి" అని లోపలికి వెళ్ళిపోయింది. భోజనాలయ్యాక కామేశం కూతురు సౌహార్ద వచ్చింది.

"అంకుల్ ఎంతసేపయ్యింది మీరు వచ్చి" అడిగింది.

"నేనొచ్చి చాలా సేపయ్యిందమ్మా. నువ్వే కనబడలేదు" అన్నాడు. సౌహార్దని లోనికి వెళ్ళనిచ్చి–


"చదువయ్యాక !ఖాళీగా కూర్చోవడం ఎందుకని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తోంది" అన్నాడు కామేశం.

"అదే మంచిదిలే" అని ఏవో ఆలోచనల్లోకి వెళ్ళాడు రామారావు. ఆ విషయం ఎలా చెప్పాలా? అని సంశయిస్తున్నాడు. అతడి వాలకం చూసి తన మిత్రుడు తనతో ఏదో చెప్పడానికి తటపటాయిస్తున్నాడని గ్రహించాడు కామేశం.

"రామూ! వచ్చినప్పటి నుంచి చూస్తున్నాను. అలా మూడీగా వున్నావేం?" అన్నాడు.

ఇక చెప్పేద్దామనే నిర్ణయానికి వచ్చాడు రామారావు.

"నీతో ఒక విషయం చెబుతాను నన్ను క్షమిస్తావా?" అభ్యర్థనగా అన్నాడు కామేశంతో.




"అది సరే! ఏ విషయం? అడిగాడు కామేశం.

"మీ అమ్మాయిని కోడలిగా చేసుకునే అదృష్టం మాకు లేదురా!" అన్నాడు.

ఆ మాటకు కామేశం షాక్ తిన్నాడు. ఆ తర్వాత మనసు కుదుట పర్చుకుని–

"ఎందుకని? ప్రశ్నించాడు.

"ప్రవీణ్ ఎవరో అమ్మాయిని ప్రేమించాడట! ఆ అమ్మాయినే పెళ్ళి చేసుకుంటాడట! నా మాటకు విలువ ఇవ్వలేదు. ఆ విషయం చెప్ప డానికే నేను ఇప్పుడు వచ్చాను. అయినా మీ అమ్మాయిని భార్యగా పొందే అదృష్టం వాడి కుండొద్దూ" అన్నాడు రామారావు బాధగా.

"పోనీలేరా! వాడికి ఇష్టమయిన అమ్మాయినే ఇచ్చి చేయి" అన్నాడు కామేశం.

"నా ఇష్టానికి విలువ ఇవ్వనప్పుడు వాడు ఏ అమ్మాయిని పెళ్ళి చేసుకున్నా నాకనవసరం. వాడికీ, నాకూ ఇక ఏ సంబంధం లేదు" అన్నాడు రామారావు.

ఈ విషయంలో తన మిత్రుడు చాలా బాధపడుతున్నాడని గ్రహించాడు కామేశం.

"రామూ! నీవు ఎక్కువగా ఆలోచిస్తున్నావు. పిల్లలు ఇష్టపడింది మనం చేయాలి గానీ, మన ఇష్టాల్ని వాళ్ళ మీద రుద్దకూడదు. పెళ్ళి విష యంలో చేసుకునే వారిరువురి అభిప్రాయాలూ ముఖ్యం. ఎందుకంటే జీవితాంతం కలసి బ్రత కాల్సింది వాళ్ళు. ఇక ప్రవీణ్ నీ విషయంలో అన్నీ నీ ఇష్ట ప్రకారమే చేశాడు. ఇది వాడి జీవిత సమస్య. కాస్త వాడి మనసుకి కూడా విలువ ఇవ్వు" అని పూరడించాడు కామేశం.

"అది కాదురా! మన స్నేహాన్ని బంధుత్వంగా మలచుకుందామని ఎప్పటి నుంచో అనుకుం టున్నాం కదరా!" అన్నాడు.

"ఇప్పుడు మాత్రం ఏమయింది? పెళ్ళి జరగనంత మాత్రాన మన స్నేహం వాడి పోతుందా? అలాంటి ఆలోచనలు ఇంకా ఏవన్నా వుంటే తుడిచేయ్. నీలాగే చాలా మంది తల్లిదండ్రులు తమ కూతుళ్ళకు గాని, కొడుకులకు గాని వాళ్ళకిష్టం లేని పెళ్ళి చేస్తారు. తరువాత వాళ్ళు జీవితాంతం అశాంతిగా గడు పుతారు. ఆ కారణంగా తమ తల్లిదండ్రుల మీద ద్వేషం పెంచుకుంటారు. ఆ అవకాశాన్ని మనం వాళ్ళికెందుకివ్వాలి? వాళ్ళ మనసుకు నచ్చింది మనం చేసి వాళ్ళని సంతోషపెట్టాలి. అందుకని నీ పంతం మాని వాడికి నచ్చిన అమ్మాయితో పెళ్ళి జరిపించు. సాహార్దకు తగ్గ సంబంధం దొరక్కపోదు" అన్నాడు కామేశం.

మిత్రుడు అన్న మాటలు రామారావుని ఎంతో విస్మయానికి గురిచేశాయి. నిజానికి తనకన్నా కామేశమే ఎక్కువ బాధపడతాడేమో నను కున్నాడు. కాని ఎంతో సహృదయంతో తన బాధను అర్థం చేసుకుని, తిరిగి తన మనసును మార్చాడు. నిజంగా ఇటువంటి స్నేహితుడు దొరకడం తన అదృష్టం అనుకున్నాడు. తనను ఆర్థికంగా ఎంతో ఆదుకున్నాడు కామేశం. సాహార్దను కోడలుగా చేసుకుని ఆ ఋణాన్ని కొంతయినా తీర్చుకుందామని అనుకున్నాడు. అందువల్లే తను ఎక్కువ బాధ పడ్డాడు. వారి ద్దరి మధ్య కాసేపు మౌనం రాజ్యం చేసింది. ఇంకా ఏదో పోగొట్టుకున్నట్టుగా ఆలోచిస్తున్న మిత్రుణ్ణి చూసి–

"రామూ! ఆ విషయాన్ని ఇక్కడితో వదిలేయ్. నీవు త్వరగా ఫ్రెషప్ అవ్వు. ఇద్దరం అలా బయటకు వెళ్ళి వద్దాం" అన్నాడు.

ఆ రాత్రి మేడపైన ఇద్దరూ పడుకుని లోకాభి రామాయణం మాట్లాడుకున్నారు. తిరిగి వూరికి ప్రయాణమవుతున్న రామారావుతో–

"నీవు ఇంటికి వెళ్ళాక ముహూర్తాలు పెట్టి ఫోన్ చేయ్. మేమంతా వారం రోజుల ముందే వచ్చి పెళ్ళి జరిపిస్తాం" అన్నాడు కామేశం నవ్వుతూ.

*** *** ***

తన మిత్రుడు వెళ్ళాక ఆలోచించసాగాడు కామేశం. తన కూతురును ప్రవీణ్‌కు ఇద్దామనే ఉద్దేశంతో వుండడం వల్ల తను ఎన్నో మంచి సంబంధాలను వదులుకున్నాడు. ప్రవీణ్ కన్నా మంచి హోదా, అందం వున్న ఉద్యోగస్తుడు వచ్చినా, తన స్నేహితునికి మాటివ్వడం వల్ల

## రింకీఖన్నా పార్టీ

డింపుల్ కపాడియా చిన్న కూతురు రింకీ ఖన్నా తాను నటించిన 'ప్యార్‌మే కభీ కభీ' అనే సినిమా పూర్తయిన సందర్భంగా ముంబా య్‌లోని టాప్ మోడల్స్‌కి ఓ పార్టీ ఇచ్చింది. అర్థరాత్రి దాటాక తాగింది తలకెక్కాక మిలింద్ సోమన్, మార్క్ రాబిన్సన్, ప్రీతిజింటా, సుమన్ రంగనాథ్, మాలైకా అరోరా, అర్బా జ్‌ఖాన్ మొదలైన వాళ్ళంతా బట్టలిప్పేసి మరీ డాన్సులు చేసి హడావుడి చేసి పారేశారట. వీళ్ళకన్నా మేం సినిమా వాళ్ళమే నయం. ఏం చేసినా గుట్టుగానే చేసుకుంటాం అని డింపుల్ గొణుగుతోంది.



తను పట్టించుకోలేదు. అనుకున్నవన్నీ సజావుగా జరిగితే ఇది జీవితమెలా అవుతుంది? అనుకున్నాడు భారంగా. ఇంతలో అక్కడకు సౌహార్ద వచ్చింది. కూతురుని చూసిన కామేశం ఈ విషయం ఆమెతో చెప్పాలనుకున్నాడు.

"ఏమిటి నాన్నగారూ ఆలోచిస్తున్నారు" అంది.

"ఏమీ లేదమ్మా.నీతో ఒక విషయం చెబుతాను. దానికి పరిష్కారం చెప్పు" అన్నాడు.

"ఏమిటి నాన్నా అది?"

ఇద్దరు స్నేహితులకు ఒక అబ్బాయి, అమ్మాయీ వున్నారు. వారిరువురికీ పెళ్ళి చేద్దామని ఆ స్నేహితులు అనుకున్నారు. తీరా ఆ అబ్బాయి వేరే అమ్మాయిని ప్రేమించాడు. అప్పుడు ఏం చేయాలి?"


"మీరైతే ఏం చేస్తారు?" ఎదురు ప్రశ్న వేసింది సౌహార్ద.

"ఇష్టం లేని ఆ అబ్బాయికి ఆ అమ్మాయిని ఇచ్చి పెళ్ళి చేయకూడదు అంటాను".

"నాదీ అదే నిర్ణయం నాన్నా" అంది.

ఆ మాటకు కామేశం మొహం వికసించింది.

"ఇది నా పెళ్ళి గురించిన సమస్యే కదా నాన్నా!" అంది సౌహార్ద.




ఆమె మాటకు అవునన్నట్టు తలూపాడు కామేశం.

"భలేవారు నాన్నా! ఈ విషయం నాతో డైరెక్టుగా చెప్పొచ్చు కదా! ఇంత సినిమాటిగ్గా చెప్పాలా ఏంటి?" అంది నవ్వుతూ.

"నిజమేరా! అయినా ప్రవీణ్‌కు ఇష్టం లేకుండా నిన్ను ఇచ్చి పెళ్ళి ఎలా చేయాలిరా? నువ్వు ఇష్టపడి, నిన్ను ప్రేమించే వాడితోనే నీ కళ్యాణం జరిపిస్తాను" అన్నాడు కామేశం. తన తండ్రి మంచి మనసుకు ఎంతో మురిసిపోయింది సౌహార్ద.

# విన్నపాలు

ఉత్తరాన్ని చించాలంటే ముందు వివస్త్రలవ్వాలి కదా లవర్సు చిల్లు లోంచే కదా వేణునాదం శాస్త్రీయంగానే రక్తసిక్తాలవుతాయ్ నీ వేళ్ళు తగలబడి పోయిన తలగడ మీద పొగిలి ఎగుర్తోన్న మోహ బూడిద ప్రత్యుత్తరమేముందీ ఓ మోహావు మృత్యు బూతు వాక్యం తప్పితే నరకం ఎక్కడుంటుందోననే సూచన తప్ప నరకం దిగువనే ఉంటుందనీ ఎల్లవుడూ ఎల్ల వేళలా దాని ఎగువనే క్లిటారిస్ కిరీటం ఉంటుందనీ అది పాషాణమైనా సహృదయ దయ అనీ ఎంత కఠినాంగమైనా మృదుభాషణే చేస్తుందనీ దయగానే పలకరిస్తుందనీ. అది అలాగ్గా కాళ్ళని కిందికి లాగేసే ఊబి అనీ అందాన్ని బయటికి ఒదిలి మళ్ళీ పిండంచే పీడింపబడే గర్భ శోకమనిన్నీ మొగలి మొదలులో నిశ్వసించిన మాయోద్వేగ మహోద్రేకమనిన్నీ వెన్నలో వేడి కత్తి అనీ మహోన్నతాశయాల రెండు. మహా నీలి నరాల నగరాలనీ ఆఖరి బాల్యపు రాత్రి అనీ ప్రథమ యౌవన ప్రత్యూషమనీ నిజమైన అబద్ధమనీ అసత్యమైన వాస్తవమనీ నింగీ నేలా నీరుల కాయ్‌రాజా కాయ్‌ల మూడుముక్కలాటనీ స్పియర్‌ని షియర్స్‌తో కత్తిరించటమనీ దేహం మరీ భారంగా ఉంటే ఉత్తరాన్ని కాస్తా చించేయ్ యమాది గురూ దారంతో లాగేయ్ సుతారంగా చించి చదువుతూ

–'మో'